బీఆర్ఎస్‌లో చేరికల జోష్

పెద్దపల్లి : బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే దాసరి అభ్యర్థి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, నవంబర్11: బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. దీంతో గులాబీ శ్రేణుల్లో జోష్ కన్పిస్తున్నది. బీఆర్ఎస్‌తోనే మేలు జరుగుతుందనే నమ్మకంతో పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. శనివారం రాత్రి సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు మెంబర్ కరాటే మాస్టర్ ఎన్నమల్ల కనికేష్, పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లె చేరారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, రైతు బంధు సమితి మండల కో -ఆర్డినేటర్ బోయిని రాజ మల్లయ్య, సూర శ్యామ్, సర్పంచ్ అరుణ జ్యోతి పెద్దన్న, ఎంపీటీసీ శీలం శంకర్, ఉప సర్పంచ్ నిర్మల రాజారాం, గ్రామ శాఖ అధ్యక్షుడు రమణయ్య, యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్, వార్డు సభ్యులు కృష్ణ, శ్రీనివాస్, తాజోద్దీన్, నాయకులు కొమురయ్య, సంతోష్, సంపత్, మధుకర్, నరేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే సంక్షేమం

కాల్వశ్రీరాంపూర్, నవంబర్11: సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నదని పార్టీ జిల్లా నాయకుడు, ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మంగపేటలో స్థానిక నాయకులతో కలిసి శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామ గ్రామాన జనప్రభంజనాన్ని చూస్తే మనోహర్‌రెడ్డి గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు నమ్మవద్దని, అభివృద్ధి చేసిన మనోహర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచ్ బుర్ర మంగ సదానందం, ఉప సర్పంచ్ కాని గంటి శేఖర్, కూనారం, కాల్వశ్రీరాంపూర్ పీఏసీఎస్‌ల చైర్మన్లు గజవెల్లి పురుషోత్తం, చదువు రాంచంద్రారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, వార్డు సభ్యులు బుర్ర తిరుపతి, బుర్ర శ్రీకాంత్, గాండ్ల మల్లయ్య, కారెంగుల రమేశ్, సువర్ణ బిట్టు, బుర్ర సదానందం, బుర్ర శ్రీనివాస్, రంగు ప్రవీణ్, శ్రీలత, సంతోషి, గూడెపు కిరణ్, కొట్టె రవీందర్, నూనేటి కుమార్, కూకట్ల నవీన్, పత్తి కృష్ణారెడ్డి, జిన్న రాంచంద్రారెడ్డి, చంద్రయ్య, బొల్లి ప్రేమ్‌కుమార్, ధర్ముల రవి, మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో చేరికలు

మంగపేటలో వివిధ పార్టీలకు చెందిన తిరుమల శ్రీనివాస్, గుర్రం ప్రశాంత్, నూనేటి అరవింద్, దేవునూరి నవీన్, మనోజ్, నూనేటి రంజిత్ యువకులు దాసరి ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ప్రశాంత్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పెద్దపల్లి మండలంలో..

పెద్దపల్లి రూరల్, నవంబర్ 11: పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని దాసరి పుష్పలతారెడ్డి కోరారు. పెద్దపల్లి మండలంలోని బొంపల్లి, మేరపల్లి గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాల ఫలాల కోసం కారుగుర్తును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అరికిల్ల లక్ష్మయ్య, నాయకులు నవీన్‌రెడ్డి, లావణ్యరెడ్డి, మంజుల, సతీశ్, బండారి భూమయ్య, అరికిల్ల సాగర్, నర్సయ్య, శ్రావణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్ : ప్రచారం చేస్తున్న దాసరి పుష్పలతారెడ్డి

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT BHUPALPALLY

HM.OP No.133/2022

Between:-
Puli Poornachander ...Petitioner
AND
Puli @ Kommakula Manasa ...Respondent

COURT NOTICE

Respondent Puli @ Kommakula Manasa, W/o Puli Poornachander, aged 28 years, Occupation: House-wife, R/o Godavarikhani, Peddapally District.

Please take notice that, the above named petitioner filed the above petition against you for the relief of "Dissolution of Marriage". As per the orders of the Hon'ble Court, the petitioner several times sent petition notices to your goodself, but you are willfully avoid/evade to receive the same. As a last chance the Hon'ble Court fixed the date and time on 08-12-2023 at 10.30 a.m, for your appearance in the above petition. You must appear before the Hon'ble Court either in person or duly appointed counsel failing which, the matter will be decided in your absence on merits by setting you ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/- **V. SRINIVASA CHARY**
ADVOCATE
Bhupalpally, Jayashankar District

పెద్దపల్లి కమాన్ : దీపావళి వేడుకల్లో ట్రినిటి కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

సుల్తానాబాద్ : దీపావళి వేడుకల్లో కళాశాల యాజమాన్యం తదితరులు

విద్యాసంస్థల్లో దీపావళి వేడుకలు

పెద్దపల్లి కమాన్, నవంబర్ 11 : పెద్దపల్లి ట్రినిటి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. కళాశాల ఆవరణలో లక్ష్మీ పూజ చేశారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేశ్, ఏవో సురేశ్, రాజిరెడ్డి, డాక్టర్ నటరాజన్, స్వాతి, పద్మిని, ప్రభాకర్, డాక్టర్ ఆరిఫ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్, నవంబర్ 11 : సుల్తానాబాద్‌లోని శ్రీవాణీ జూనియర్, డిగ్రీ, పిజీ కళాశాలలో గ్రీన్ దీపావళి నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, డైరెక్టర్ రేకులపల్లి సుష్మ దీపావళి విశిష్టతను వివరించారు. ఎన్నికల నేపథ్యంలో మై ఓట్ మై చాయిస్ అని పూలు, దీపాలతో అలంకరించి ఓటు ప్రాధాన్యతను తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాయత్రి విద్యానికేతన్‌లో నేషనల్ ఎడ్యుకేషన్ డే

పెద్దపల్లి కమాన్, నవంబర్ 11 : దేశ తొలి విద్యాశాఖ మంత్రి డాక్టర్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్‌లో శనివారం నేషనల్ ఎడ్యుకేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతం విద్యార్థులు వివిధ వేషధారణల్లో అలరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అల్లెంకి రజినీ, ప్రిన్సిపాల్ విజయ్, రజియొద్దీన్, నాసియ, రమ్యశ్రీ, స్రవంతి,సునీత, నవీన్ ఉన్నారు.

వివిధ వేషాధారణల్లో ఉన్న చిన్నారులతో విద్యాసంస్థ నిర్వాహకులు

రూ.1.49 కోట్ల నగదు జప్తు

- **రూ.1.04 కోట్లు విడుదల**

పెద్దపల్లి, నవంబర్ 11: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ఇప్పటి వరకు రూ.1. 49, 16,860 నగదును అధికారులు జప్తు చేశారు. సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ రూ. 1,04,16860 విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున రూ. 45 లక్షలు విడుదల చేయలేదని వెల్లడించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సీ-విజల్ యాప్ ద్వారా 116 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 1295 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జెండా రోడ్డు శాఖ- 20138
పోలీస్ స్టేషన్ ఎదురుగా, పెద్దపల్లి-505172

రూల్ 8(1)

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **24.08.2023** నాటికి **రూ. 80,53,013/- (ఎనభై లక్షల యాభై మూడు వేల పదమూడు రూపాయలు మాత్రమే)** మరియు **25.08.2023** నుండి వడ్డీ & ఖర్చులను తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత: M/s సంతోషిమాత ఆటో సర్వీసెస్, యజమాని: శ్రీ మంచికట్ల దయాకర్,** సర్వే నం. 686/A, I టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, జనగామ గ్రామం, గోదావరిఖని-505209 మరియు **హామీదారులు: 1. శ్రీ యం. కరుణాకర్, తండ్రి కిష్టయ్య,** ఇ.నం. 19-8-293, లక్ష్మీనగర్, గోదావరిఖని,**2. శ్రీ యం. వెంకటస్వామి, తండ్రి కిష్టయ్య,** ఇ.నం. 19-8-291, లక్ష్మీనగర్, గోదావరిఖని, **3. శ్రీ యం. రాజేశ్వరి, భర్త కిష్టయ్య,** ఇ.నం. 19-8-141 నుండి 144, లక్ష్మీనగర్, గోదావరిఖని, **A/c. No. 62011393338 క్యాష్ క్రెడిట్, 40740999645 GECL** వారికి కోరుతూ **24.08.2023** తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేసారు మరియు **04.09.2023న నమస్తే తెలంగాణ తెలుగు మరియు తెలంగాణ టుడే ఇంగ్లీష్ వార్తా పత్రికలలో ప్రచురించబడింది.**

రుణగ్రహీత మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద ఆతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **06.11.2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడే ఏవేని లావాదేవీలు **24.08.2023 నాటికి రూ. 80,53,013/- (ఎనభై లక్షల యాభై మూడు వేల పదమూడు రూపాయలు మాత్రమే) + దానిపై వడ్డీ & ఖర్చులను** కలిపి సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** ఛార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/ హామీదారును మరియు సాధారణ ప్రజలను ఇందు మూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

అస్తి నం. 1: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 1139/1999, తేది: 08.06.1999 ప్రకారం **శ్రీ మంచికట్ల కరుణాకర్, తండ్రి కిష్టయ్య** పేరున గల రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు సబ్-జిల్లా పెద్దపల్లి పరిధిలో కరీంనగర్ జిల్లా, మండల పరిషత్ రామగుండం, రామగుండం మున్సిపాలిటీలో జనగామ గ్రామం వద్ద గల 437.33 చ.గజాలు లేదా 365.65 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నం. 686/Aలో ఖాళీ ప్లాట్ యావత్తు మరియు **సరిహద్దులు: తూర్పు:** జువ్వాది సంధ్యా రాణి ఖాళీ స్థలం, **పశ్చిమం:** యం. దయాకర్ ఖాళీ స్థలం, **ఉత్తరం:** 100' వెడల్పు రామ మందిరం రోడ్డు, **దక్షిణం:** ఆర్. వెంకటమ్మ & డి. వెంకటమ్మ ఖాళీ ప్లాట్.

అస్తి నం. 2: సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 39/1984, తేది: 07.01.1984 ప్రకారం **శ్రీ మంచికట్ల వెంకటస్వామి, తండ్రి కిష్టయ్య** పేరున గల రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు సబ్-జిల్లా పెద్దపల్లి పరిధిలో కరీంనగర్ జిల్లా, మండల పరిషత్ రామగుండం, రామగుండం మున్సిపాలిటీలో జనగామ గ్రామం, లక్ష్మీనగర్ లొకాలిటీ వద్ద గల 0.031/2 గుంటలు లేదా 423.50 చ.గజాలు లేదా 354.08 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నం. 684లో మున్సిపల్ నం. 19-8-148 నుండి 151 కలిగిన RCC రూఫ్ ఇల్లు ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు: తూర్పు:** యం. వెంకటేశం భూమి, **పశ్చిమం:** ఎ. నర్సయ్య భూమి, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** రోడ్డు.

అస్తి నం. 3: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 40/1984, తేది: 07.01.1984 ప్రకారం **శ్రీమతి మంచికట్ల రాజేశ్వరి, భర్త కిష్టయ్య** పేరున గల రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు సబ్-జిల్లా పెద్దపల్లి పరిధిలో కరీంనగర్ జిల్లా, మండల పరిషత్ రామగుండం, రామగుండం మున్సిపాలిటీలో జనగామ గ్రామం, లక్ష్మీనగర్ లొకాలిటీ వద్ద గల 242 చ.గజాలు విస్తీర్ణం, సర్వే నం. 684లో మున్సిపల్ నం. 19-8-141 నుండి 144 కలిగిన ఇంటి ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు: తూర్పు:** ఎ. శాంతమ్మ భూమి, **పశ్చిమం:** నర్సింగ రావు భూమి, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** రోడ్డు.

ప్రదేశం: పెద్దపల్లి
తేది: 06.11.2023

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా